ప్రజాశక్తి

బుధవారం 6 డిసెంబర్ 2023 | 5 | విజయనగరం





తుపానుతో నిర్మానుష్యంగా ఉన్న విజయనగరం ఆర్‌టిసి కాంప్లెక్సు

రైళ్ల రద్దుతో నిర్మానుష్యంగా మారిన రైల్వేస్టేషన్



తుపాను ప్రభావంతో పలు రైళ్లు రద్దు

ప్రజాశక్తి-విజయనగరం కోట

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం వల్ల విజయనగరం మీదుగా వెళ్తున్న పలు రైళ్లను రైల్వేశాఖ రద్దు చేసింది. ఈ నేపథ్యంలో మంగళవారం విజయనగరం, పార్వతీపురం, బొబ్బిలి రైల్వేస్టేషన్లు బోసిపోయాయి. మిచౌంగ్ తుపాను ప్రభావం ఉత్తర కోస్తా జిల్లాలపై కూడా ఉండడంతో విజయనగరం రైల్వే స్టేషన్ మీదుగా నడిచే రైళ్లను రద్దు చేశారు. వీటిలో 15228 ముజాఫర్ పూర్ - బెంగళూరు, 12516 గౌహతి - బెంగళూరు, 22504 డ్రుబూకర్ - కన్యాకుమారి, 12839 షాలిమార్ - చెన్నై సెంట్రల్ మెయిల్ ఎక్స్‌ప్రెస్, 12863 హౌరా - బెంగళూరు యశ్వంతపూర్, 13357 రాంచి - కేరళ, 17244 రాయగడ - గుంటూరు పాసింజర్, 12840 చెన్నై - షాలిమార్ , 22856 తిరుపతి - ఛత్రగచ్చి, 17243 గుంటూరు - రాయగడ , 18511 కోరాపుట్ - విశాఖపట్నం, 12846 బెంగళూరు - భువనేశ్వర్ స్పెషల్ ట్రైన్‌లు ఉన్నాయి. ముందుగానే తుపాను హెచ్చరికలు రావడంతో ప్రయాణికులంతా తమ ప్రయాణికులను రద్దు చేసుకున్నారు.ఈ నేపథ్యంలో విజయనగరం రైల్వేస్టేషన్ ప్రయాణికులు లేక బోసిపోయింది.

సముద్ర అల్లకల్లోలం

ప్రజాశక్తి-భోగాపురం

తుపాను ప్రభావంతో మండలంలోని తీర ప్రాంత సముద్రం అల్లకల్లోలంగా మారింది. తీరానికి కెరటాలు ఉవ్వెత్తున ఎగిసి పడుతున్నాయి. ముక్కాం తీరంలో సముద్రం గత రెండు రోజులతో పోల్చుకుంటే ముందుకు వచ్చినట్లు మత్స్యకారులు చెబుతున్నారు. తహశీల్దార్ చింతాడ బంగార్రాజు, సిఐ వెంకటేశ్వరరావు, వైసిపి మండల అధ్యక్షులు ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, ఎంపిడిఒ అప్పలనాయుడు, ఎస్ఐ కృష్ణమూర్తి సోమవారం తీర ప్రాంత గ్రామాల్లో పర్యటించారు. తుపాను తీరం దాటుతున్నందున చాలా అప్రమత్తంగా ఉండాలని మత్స్యకారులకు సూచించారు. ఎటువంటి ప్రమాదం వచ్చిన ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని అధికారులు తెలిపారు. ఇప్పటికే పునరావాస కేంద్రాలను కూడా సిద్ధం చేసి ఉంచమన్నారు. తుపాను తీవ్రత ఎక్కువగా ఉంటే మత్స్యకారులను తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. తుపాను తీవ్రతపై గ్రామపెద్దలు వాసుపల్లి రెయ్యుడు, ధనరాజు ఇతర పెద్దలతో అధికారులు చర్చించారు.



ముక్కాం గ్రామం వద్ద అల్లకల్లోలంగా ఉన్న సముద్రం

డెంకాడ మండలంలో పొలాల్లో తడిచి ముద్దవుతున్న వరి కుప్పలు



మొన్నటివరకు వరి పంటను బతికించుకునేందుకు వర్షం కోసం ఆకాశం వైపు ఎదురు చూసిన రైతులు..నేడు 'మిచౌంగ్' రూపంలో వచ్చిన తుపానుతో పంటను కాపాడుకునేందుకు ఉరుకులు, పరుగులు తీస్తున్నాడు. అదును దాటుతున్నా అష్టకష్టాలు పడి మరీ కిరోసిన్ ఇంజిన్లతో నీళ్లు తోడుకుని నాట్లు వేసిన సందర్భం కర్షకుల కళ్లను చమర్చింది. చివరికి నీటి ఎద్దడితో వేల ఎకరాల్లో వరి ఎందుకూ పనికిరాకుండా పోయింది. తీరా మిగిలిన పంట చేతికి అందుతుందన్న సమయంలో వచ్చినన తుపానుతో ఏకంగా తుడిచి పెట్టుకుపోయే పరిస్థితి నెలకొనడంతో రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. తుపాను నేపథ్యంలో జిల్లాలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో జిల్లాలో వరి, పత్తి, జొన్న పంటలకు నష్టం వాటిల్లుతోంది. పొలాల్లో నీరు చేరడంతో వరిదిబ్బలు తడిచిపోయి ధాన్యం మొలకెత్తుతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో మంగళవారం 22.7మి.మీ. వర్షం కురిసింది. అత్యధికంగా శృంగవరపుకోట మండలంలో 39.7మి.మీ, పూసపాటిరేగ మండలంలో 38.3మి.మీ, కొత్తవలసలో 37.2మి.మీ వర్షం కురిసింది. అత్యల్పంగా రాజాం, వంగర మండలాల్లో వర్షం పడింది.

రైతుల్లో టెన్షన్...టెన్షన్

● తడిచిముద్దవుతున్న వరి కుప్పలు ● కళ్లాల్లో ఉన్న ధాన్యానికి నష్టమే ● తరలించే చర్యలు శూన్యం

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

తుపాను ప్రభావంతో రెండు రోజులుగా జిల్లాలో కురుస్తున్న వర్షాలతో వరిపంట పూర్తిగా తడిచి ముద్దవుతోంది. వాతావరణ శాఖ, వ్యవసాయశాఖ అధికారులు ముందస్తు హెచ్చరికలతో రైతులు ముందుగా అప్రమత్తమై వరిచేలను కుప్పలుగా పెట్టినప్పటికీ వారిపై టార్పాలిన్లు కప్పేందుకు నానా ఇబ్బందులు పడుతున్నారు. కల్లాల్లో రాసులుగావున్న ధాన్యాన్ని గోనె సంచుల్లో నింపి కళ్లాల్లో దాయడం, అటువంటి అవకాశం లేనివారంతా టార్పానాలతో గింజలను సురక్షిత పర్చడం వంటి పనుల్లో నిమగ్నమయ్యారు. జిల్లాలో సుమారు 2.50 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. ఇందులో ఎక్కువ శాతం కోత పూరైంది. పూర్తయిన చేనులో ఎక్కువగా పొలాల్లోనే ఉండిపోవడంతో అన్నదాత మనో నిబ్బరాన్ని కోల్పోవాల్సిన దుస్థితి ఏర్పడింది. రెండు రోజులుగా ఎడతెరిపిలేని వర్షాలతో పొలాల్లో నీరు చేరడంతో తడిచిపోయి మొలకలు నాటుతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు కళ్లాలో ఉన్న ధాన్యం రాసులు సైతం తడిచిపోవడంతో ఏమి చేయాలో పాలుపోవడం లేదు. ఇక కల్లాల్లో ఉన్న ధాన్యం కొట్టుకుపోకుండా కాపాడుకునేందుకు ఇప్పటికిప్పుడు టార్పాలిన్లు కొనలేక, అలాగని గింజలను అలాగే వదిలేయలేక గోనె సంచులతోనూ, ఎండుగడ్డితోనూ రక్షించుకునే ప్రయత్నంలో నిమగ్నమయ్యారు. మరోవైపు చేతికందిన పత్తి ఏరివేతను రైతులు నిలిపేశారు. ప్రస్తుతం ఇబ్బందేమీ లేకపోయినప్పటికీ ఇదే పరిస్థితి పొట్టతన్ని పత్తి వర్షపునీటితో బరువెక్కి మొత్తం మొక్కలే నేలకొరిగే పరిస్థితి లేకపోలేదంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మరోపు సముద్రంలో మత్స్యకారుల వేట మూడు రోజులుగా నిలిచిపోయింది. లంగరు వేసిన బోట్లను సముద్రపు అలలు ఏక్షణానా కొట్టుకుపోతాయేమోనని మత్స్యకారుల్లో టెన్షన్ నెలకొంది. తమత్స్యకార కుటుంబాలన్నీ ఉపాధి లేక పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇంకోవైపు జిల్లా వ్యాప్తంగా పూరిళ్లలో నివాసం ఉంటున్నవారు బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నారు. ఓవైపు చల్లటిగాలులు వృద్ధులను, చిన్నారులను వణికిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తీవ్ర అభద్రతా భావంతో కాలం వెల్లదీస్తున్న పరిస్థితి పేదల్లో ఉంది.

నిర్మానుష్యంగా ఆర్‌టిసి కాంప్లెక్సు

విజయనగరం కోట : తుపాను నేపథ్యంలో ప్రజలంతా ఇళ్లకే పరిమితమయ్యారు. ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం పడడంతో ప్రయాణాలను, మార్కెట్‌లో పనులను వాయిదా వేసుకున్నారు. ఈనేపథ్యంలో ఆర్‌టిసి కాంప్లెక్సు, నగరంలోని రహదారులు మంగళవారం బోసిపోయాయి. మంగళవారం కావడంతో మార్కెట్ సెలవు కూడా ప్రజలకు తుపాను నుంచి కొంతమేర ఉపశమనం లభించినట్లు అయింది.

కళ్లాల్లో ధాన్యం... కళ్లముందే దైన్యం

ప్రజాశక్తి - జామి

తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలు జామి మండలంలో రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయి. ఇప్పటికే కొంత మేరకు ధాన్యం నూర్పులు పూర్తయినప్పటికీ, ఆ ధాన్యం కళ్లాలోనే ఉన్న పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలోనే పెరుగుతున్న వర్షాలతో ధాన్యం తడిచిపోయాయి. తాజాగా మండలంలోని తానవరం గ్రామంలో జి.అప్పల సత్యనారాయణ 350 బస్తాల ధాన్యం కళ్లంలో ఉంచగా, వర్షంతో తడిచిపోయాయి. జి.నానిబాబుకు చెందిన 300 బస్తాలు, బి.నారితల్లికి చెందిన 250 బస్తాలు, పి.రామారావుకు చెందిన 300 బస్తాలు, ఎస్.అప్పారావుకు చెందిన 60 బస్తాలు, శిరికి జయలక్ష్మి 75 బస్తాలు, జి.సత్యవమ్మకు చెందిన 40 బస్తాలు ధాన్యం వర్షపు నీటిలో ఉండిపోయాయి. దీంతో ధాన్యం తడిచిపోయి రంగుమారిపోతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షంలో తడవకుండా కాపాడటానికి రైతులు వద్ద టార్పాలిన్లు కప్పి వున్నప్పటికి, వర్షం ఎక్కువ అవ్వటంతో తడిసి పోయే అవకాశం ఉందని, తక్షణ చర్యలు తీసుకోవాలని వ్యవసాయాధికారులు కోరుతున్నారు. ఇప్పటివరకు చర్యలు లేకపోవడంతో ఈ పరిస్థితి దాపురించిందని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పునరావాస చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



తానవరం గ్రామంలో టార్పాలిన్లు కప్పి ఉంచిన ధాన్యపు రాశలు

జిల్లాలో మంగళవారం కురిసిన వర్షపాతం వివరాలు

మండలం	వర్షపాతం (మి.మీ)
పూసపాటిరేగ	38.3
కొత్తవలస	37.2
వేపాడ	32.8
భోగాపురం	36.0
విజయనగరం	22.7
గుర్ల	32.8
గంట్యాడ	19.5
బొండపల్లి	33.6
లక్కవరపుకోట	33.9
జామి	31.8
గజపతినగరం	25.9
శృంగవరపుకోట	39.7
చీపురుపల్లి	18.8
మెంటాడ	16.8
గరివిడి	17.4
రేగిడి	10.2
సంతకవిటి	12.0
రామభద్రపురం	20.6
నెల్లిమర్ల	27.1
దత్తిరాజేరు	14.6
రాజాం	6.5
మెరకముడిదాం	14.4
తెర్లాం	10.2
బొబ్బిలి	10.6
డెంకాడ	29.5
బాడంగి	10.3
వంగర	8.6

రైతులను అప్రమత్తం చేయండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-గజపతినగరం, బొండపల్లి

మిచౌంగ్ తుపాన్ ప్రభావం దృష్ట్యా తలెత్తే పరిస్థితిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, ఈ మేరకు పక్కా ప్రణాళిక తో ముందుకు వెళ్లాలని అధికారులను గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య ఆదేశించారు. మంగళవారం గజపతినగరం తహశీల్దార్ కార్యాలయంలోను, బొండపల్లి ఎంపిడిఒ కార్యాలయంలోను అధికారులు, వైసిపి నాయకులతో సమావేశం నిర్వహించారు. బొండపల్లి ఎంపిపి చల్ల చలంనాయుడు ఛాంబర్లో అధికారులతో తుపాను ప్రభావంపై చర్చించారు. తుపాను ప్రభావం వల్ల గ్రామాల్లో రైతులను అప్రమత్తం చెయ్యాల్సిన అవసరం ఉందన్నారు. అధిక వర్షపాతం, ఈదురుగాలుల పట్ల రైతాంగానికి నిరంతరం సూచనలు సలహాలు చేయాలని వ్యవసాయ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. సహాయక చర్యలు చేపట్టేందుకు అనువుగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసారా అని తహశీల్దార్ ప్రసాద్ రావును ఎమ్మెల్యే ప్రశ్నించారు. ధాన్యం కొనుగోలు విషయంలో మిల్లర్లు యజమానులు రైతుకు పూర్తి సహకారం అందించేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయశాఖ జెడి. వి.తారకరామారావుకు సూచించారు. సహాయక చర్యల్లో పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొనేలా చూడాలని ఎంపిపి చలం నాయుడు, వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు బొద్దల చిన్నంనాయుడును ఆదేశించారు. 2003 సంవంత్సరానికి ముందు డి-పట్టాకు సంబంధించి సాగు అనుభవంలో ఉన్న రైతులకు పట్టాలు ఇవ్వడం జరుగుతుందని,అర్హులను గుర్తించాలని తహశీల్దార్ ప్రసాద్ రావును ఆదేశించారు. సమావేశంలో ఎడిఎ కె.మహారాజన్, ఎంపిడిఒ వైవి రాజేంద్ర ప్రసాద్, వ్యవసాయ అధికారి మల్లికార్జున రావు, ఎంఇఒ శోభారాణి, ఎంఇఒ-2 అల్లు వెంకటరమణ, ట్రాన్స్‌కో ఎఇ శంకర్ రావు , ఎపిఒ బి.కృష్ణవేణి, ఎంపిటిసి శ్రీనివాస రావు, ఉపసర్పంచ్ కెవి.రమణ, జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మిచౌంగ్ తుపాను పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య గజపతినగరంలో సమీక్ష చేశారు. తుపాను పట్ల తీసుకున్న జాగ్రత్తలపై అధికారులను ఆరా తీశారు. లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి ఆవాసం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తుపాను వలన నష్టపోయిన రైతులు ఎవరు అధైర్య పడవద్దని, ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని అన్నారు. తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్ముకునే వీలు ప్రభుత్వం కలుగ చేసిందని అన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఎం.అరుణకుమారి, ఎంపిడిఒ కె.కిషోర్ కుమార్, వైసిపి మండల అధ్యక్షులు బూడి వెంకటరావు, పురిటిపెంట ఉప సర్పంచ్ మండల సురేష్, కర్రి రాము నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



బొండపల్లిలో అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య

పారిశుధ్యాన్ని మెరుగుపర్చాలి

రీజనల్ డైరెక్టర్ డాక్టర్ అనురాధ

ప్రజాశక్తి-విజయనగరం కోట

గ్రామాల్లో పారిశుధ్యాన్ని మరింత మెరుగుపర్చాలని వైద్యఆరోగ్యశాఖ సీనియర్ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ అనురాధ సూచించారు. వికసిత్ భారత సంకల్ప యాత్ర లో భాగంగా సీనియర్ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ అనురాధ మంగళవారం కొండకరకాం గ్రామంలో పర్యటించారు. కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఏమేరకు చేరుతున్నాయో తెలుసుకునేందుకు ఆమె పర్యటించారు. గ్రామంలో ఆరోగ్య సంబంధిత పథకాల అమలు తీరు పరిశీలించారు. ఇందులో భాగంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌గా ఉన్న హెల్త్ వెల్నెస్ సెంటర్‌ను సందర్శించారు. ఎంఎల్‌హెచ్ పి, ఎఎస్ హెచ్ఎ, ఎఎన్ఎం లకు తగిన సూచనలు చేశారు. గ్రామంలో పారిశు ధ్యాన్ని పరిశీలించి మరింత మెరుగుపర్చాలని ఎంపిడిఒకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు, జిల్లా ఎయిడ్స్, టిబి నివారణ అధికారి డాక్టర్ కె. .రాణి, డిప్యూటీ డిఎంహెచ్ఒ ఎస్.సూర్యనారాయణ, ఐడిఐ డాక్టర్ అచ్యుత కుమారి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైద్యఆరోగ్యశాఖ రీజనల్ డైరెక్టర్ అనురాధ

కనీస సౌకర్యాలు కరువు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలోను, వారికి మౌలిక వసతులు కల్పించడంలోనూ రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.జగన్మోహన్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. మిచౌంగ్ తుపాను కారణంగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోందని, చలి గాలులు వీస్తుండడంతో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారని తెలిపారు. అందరూ ఇళ్లల్లో ఉంటే మున్సిపల్ కార్మికులు మాత్రం మురుగునీరు వల్ల ప్రజలకు ఎటువంటి అనారోగ్యం రాకూడదని భావించి వర్షంలో తడుస్తూ చెత్త సేకరణ పనులు చేపడుతున్నారు. కార్మికులకు గత ఐదేళ్లగా ప్రభుత్వం కనీసం రైన్‌కోట్లు కూడా ఇవ్వలేదు. మూడు నెలల హెల్త్ అలవెన్సు బకాయిలు ఉన్నాయి. రెండేళ్లగా కార్మికులకు ఎటువంటి రక్షణ పరికరాలూ ఇవ్వడం లేదు. అయినా ఎండలోను, వానలోను వారి పనిచేస్తునే ఉన్నారు. తుపాను సమయంలోనూ వారు పని చేస్తున్నారు. ఇప్పటికైనా తక్షణమే రైన్ కోట్లు, రక్షణ పరికరాలు ఇవ్వాలని జగన్మోహన్‌రావు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన తప్పదని హెచ్చరించారు.



రెయిన్‌కోట్లు లేక తలపై మైకా కవర్లు కప్పకొని విధులు నిర్వహిస్తున్న కార్మికులు

న్యాయవాదుల విధుల బహిష్కరణ

ప్రజాశక్తి-విజయనగరం లీగల్

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అమలులోకి తెచ్చిన భూ హక్కు చట్టాన్ని వ్యతిరేకిస్తూ న్యాయ వాదులంతా మంగళవారం విధులు బహిష్కరించారు. న్యాయ వాదుల సంఘం అధ్యక్షులు సిహెచ్ దామోదర రావు ఆధ్వర్యంలో కేసులు వాదించకుండా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా దామోదరరావు, సీనియర్ న్యాయ వాదులు కె.కృష్ణ మూర్తి, బి.సత్యనారాయణ, కె.శ్రీహరి శర్మ, ఎల్.సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అమలులోకి తెచ్చిన భూ హక్కు చట్టం హేతుబద్ధంగా లేదని అన్నారు. ఈ చట్టం వలన ఆస్తి హక్కు పరిరక్షణలో కోర్టులకు న్యాయ పరిమితి , నిబంధన , పరిధి లేకపోవడం వలన అసలు హక్కు దారులకు తీవ్ర నష్టం, ఇబ్బంది ఎదుర్కోవలసి వస్తుందని తెలిపారు. చట్టం అమలు చేయాలని ఆలోచన వున్నప్పుడు న్యాయ నిపుణులు, మేధావుల అన్ని వర్గాల వారితో చర్చించిన అనంతరం పౌరుల ప్రాథమిక హక్కులకు భంగం కలగకుండా సహేతుకంగా వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొత్త భూ హక్కు చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పంపుతామని చెప్పారు.

తుపానును ఎదుర్కొనేందుకు సిద్ధం

జెడ్‌పి ఛైర్మన్ శ్రీనివాసరావు

ప్రజాశక్తి-విజయనగరంటౌన్

భారీ తుపానును ఎదుర్కొనడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి అధికారులను ఇప్పటికే అప్రమత్తం చేసి, అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలను తీసుకున్నారని ఆయన వెల్లడించారు. జెడ్‌పి సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సిఎం నిరంతరం అధికారులతో, ప్రజాప్రతినిధులతో మాట్లాడుతూ, తుఫాను ప్రభావాన్ని పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. తీరప్రాంతంలో హెచ్చరికలు జారీ చేయడమే కాకుండా, ఎటువంటి పరిస్థితి తలెత్తినా ఎదుర్కొనేందుకు ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ దళాలను సిద్దంగా ఉంచారని తెలిపారు.



మాట్లాడుతున్న జెడ్‌పి ఛైర్మన్ శ్రీనివాసరావు

వాతావరణ శాఖ సూచనలను బట్టి మిచౌంగ్ తుపాను ప్రభావం మన జిల్లాపై పెద్దగా లేదన్నారు. అయితే కోతకొచ్చిన వరిపంట నష్టపోయే అవకాశం ఉన్నందున రైతులు తగిన జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. తడిచిపోయిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ధాన్యాన్ని ఆఫ్‌లైన్లో అయినా కొనుగోలు చేయాలని ఇప్పటికే ప్రభుత్వం ఆదేశాలను జారీ చేసిందని తెలిపారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు జరుగుతోందని, రైతులు ఆందోళన చెందవద్దని కోరారు. ఒక పత్రికలో తనను ఉద్దేశిస్తూ పరోక్షంగా రాసిన వార్త తప్పుడు కథనమని, దురుద్దేశంతో కుట్ర పూరితంగా దానిని ప్రచురించారని పేర్కొన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనువాసుల నాయుడు, అంబళ్ళ శ్రీరాముల నాయుడు పాల్గొన్నారు.

వనితా వాకర్స్ క్లబ్‌కు ఉత్తమ అవార్డు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

నగరానికి చెందిన వనిత వాకర్స్ క్లబ్, ఫోర్టు శాఖకు ఉత్తమ క్లబ్ అవార్డు లభించింది. ఈ మేరకు వాకర్స్ డిప్యూటీ గవర్నర్ ముళ్ళపూడి సుభద్ర దేవి మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తమ క్లబ్ అధ్యక్షురాలు సాయి సంతోషిణి ఉత్తమ యువ అధ్యక్షురాలుగా అవార్డు అందుకున్నారని తెలిపారు. ఈ అవార్డును వాకర్స్ డిస్ట్రిక్ట్ సర్వసభ్య సమావేశంలో గవర్నర్ సత్యం చేతుల మీదుగా అందుకున్నట్లు తెలిపారు. ఈ ఏడాది పర్యావరణ దినోత్సవం రోజున పచ్చదనం పారిశుభ్రత కోసం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామని, ధన్వంతరి దినోత్సవం రోజున ఆయుర్వేదంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశామని, కార్మిక దినోత్సవం రోజున రిక్షా కార్మికులకు దుస్తుల పంపిణీ, మహిళా దినోత్సవం రోజున ప్రతిభావంతులైన మహిళలకు సత్కారం నిర్వహించడం వంటి కార్యక్రమాలకు ఈ అవార్డు లభించిందన్నారు.

ముసురుకుంది..

- రెండు రోజులుగా ఎడతెరిపి లేని వర్షం
- పొలాల్లో చేరిన నీరు
- వరి కుప్పలు తడవకుండా నీటిని దారి మళ్లిస్తున్న రైతులు
- చెరువులను తలపిస్తున్న రహదారులు
- పలు ప్రాంతాల్లో అధికారుల పర్యటన

మిచౌంగ్ తుపాను కారణంగా జిల్లా వ్యాప్తంగా గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఈ ఏడాది సకాలంలో వర్షాలు పడకపోవడంతో చాలా ప్రాంతాల్లో పంట ఎండిపోయింది. ఈ నేపథ్యంలో చెరువులు, బోరుల్లో ఉన్న నీటినే తోడించి పంటను తడుపు రక్షించుకున్నారు. మరో వైపు తెగుళ్లు కూడా పంటలపై విరుచుకుపడ్డాయి. వీటి నుంచి కూడా పంటను రక్షించుకున్న రైతులు ఈ ఏడాది తిండి గింజలకు కొదవ లేదనుకున్నారు. అయితే మిచౌంగ్ తుపాను వార్త రైతులను కుంగ దీసింది. అప్పటికే కోసిన పొలాల్లో ఉన్న పంటను ముందస్తు హెచ్చరికల నేపథ్యంలో రైతులు అప్రమత్తమై కాపాడుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు. అయితే ఎడతెరిపి లేని వర్షం వల్ల పొలాల్లో నీరు చేరడంతో వరి కుప్పలు నీటమునిగి వరి మొలకెత్తే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొంత మంది రైతులు పొలాలలో చేరిన నీటిని దారి మళ్లించే పనిలో నిమగ్నమయ్యారు.


వేపాడ: వల్లంపూడి పొలంలో నీటిని మళ్లిస్తున్న రైతు


రామభద్రపురం: తడిచిన పంటలను పరిశీలిస్తున్న తహశీల్దార్ సులోచనారాణి

ప్రజాశక్తి- జామి: తుపాను ప్రభావంతో గత రెండు రోజులుగా మండలంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో చెరువు, పల్లపు ప్రాంతాలు నీటి మట్టాలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే తహశీల్దార్ హేమంత్ కుమార్ జాగారం గ్రామంలోని చెరువులతో పాటు పలు ప్రాంతాలను పరిశీలించారు. మరోవైపు ధాన్యం రైతులకు పలు సూచనలు చేస్తూనే, తుపాను హెచ్చరికల పై ఎప్పటికప్పుడు రైతులకు సూచనలు అందిస్తున్నారు. మండలంలో వరి కోతలు ముందస్తుగా జరగడంతో, తుపాను హెచ్చరికలతో రైతాంగం మెలుకోడం కొంత వరకు ముప్పు నుంచి భయట పడ్డారు. అయినప్పటికీ మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జన జీవనం నిలిచిపోయింది. క్వారీ, కూలి పనులు లేక కార్మికులు ఇళ్లకే పరిమితమయ్యారు. తుపాను ప్రభావం మరో 24 గంటలు ఉంటుందన్న వాతావరణం శాఖా హెచ్చరికలు జనాన్ని కంగారు పెడుతున్నాయి.


భోగాపురం: ఒడ్డుకే పరిమితమైన పడవలు

రైతుల అప్రమత్తం


గుర్ల : తుపాను నేపథ్యంలో రైతులంతా అప్రమత్తంగా ఉండాలని అధికారులు గడిచిన నాలుగు రోజుల క్రితం హెచ్చరికలు జారీ చేశారు. వరి చేను కోతలను వాయిదా వేసు కోవాలని, కోసిన వరి పంటను చిన్న చిన్న కుప్పలు వేసుకోవాలని సూచనలు చేయడంతో రైతులు అప్రమత్తమయ్యారు. ప్రస్తుతం చిన్న చిన్న చిరుజల్లులు కురవడంతో పొలంలో ఉన్న కుప్పలు తడిచి ధాన్యం రంగుమారే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇంతవరకు వర్షాలు లేక వరి పంట దెబ్బతిందని, ఇప్పుడు పండిన పంట చేతికందే సమయంలో వర్షాల వల్ల నష్టం చేకూరుతుందని రైతులు వాపోతున్నారు.

వర్షపు నీరు దారి మళ్లింపు

వేపాడ: గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు వల్ల పొలంలో నీరు చేరండంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు పడతాయని ముందస్తు సమాచారంతో చాలా మంది రైతులు పొలాల్లో వరి చేలను చిన్న చిన్న కుప్పలుగా పెట్టుకున్నారు. అయితే ఇప్పుడు తుపాను కారణంగా కురిసిన వర్షాలకు నీరు పొలంలో చేరింది. దీంతో రైతులు పొలంలో చేరిన నీటిని బయటకు మళ్లించేందుకు తంటాలు పడుతున్నారు. పొలం మధ్యలో నుంచి కాలువలు వేసి నీటిని చెరువులకు మళ్లించి వరి కుప్పలను కాపాడుకుంటున్నారు.

వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

పూసపాటి రేగ : తుపాను నేపథ్యంలో తీర ప్రాంతంలోని వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి ఎస్ భాస్కరరావు అన్నారు. మంగళవారం ఆయన జిల్లాలోని తీర ప్రాంతాలైన భోగాపురం, పూసపాటిరేగ మండలాల్లో 21 మత్స్యకార గ్రామాలను అక్కడ పనిచేస్తున్న వైద్య సిబ్బందిని అప్రమత్తం చేశారు. చింతపల్లిలో ఏర్పాటు చేసిన బేస్ క్యాంపును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుపాను లోను, తుపాను అనంతరం వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. కావలసిన మందులన్నీ సిద్ధం చేసుకోవాలని సూచించారు. అనంతరం గోవిందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి తుపాను, తదితర అంశాలపై ఆరోగ్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ మూడు రోజులు పాటు మత్స్యకార గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పిహెచ్‌సిల్లో కుక్కకాటుకు, పాముకాటుకు వ్యాక్సిన్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఆయనతోపాటు డాక్టర్ జి. వెంకటేష్, గోవిందపురం వైద్యులు డాక్టర్ త్రినాథ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


శిబిరాన్ని పరిశీలిస్తున్న డిఎంహెచ్‌ఒ భాస్కరరావు

ధాన్యం రక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలి

రామభద్రపురం: మండలంలో రైతులంతా తుపాను దృష్ట్యా ధాన్య రాశుల రక్షణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తహశీల్దారు సులోచనా రాణి సూచించారు. స్థానిక వ్యవసాయాధికారి వెంకటయ్యతో కలిసి మంగళవారం తారాపురంలో తుపాను తీవ్రత వల్ల రైతుల ఇబ్బందులు స్వయంగా తెలుసుకొని ధాన్యం తడవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ పొలంలో పనలు తడిస్తే 5 శాతం ఉప్పు నీటిలో కలిపి ఆ ద్రావణాన్ని పనలు తడిచేలా పిచికారీ చేసుకోవాలన్నారు. అనంతరం కొట్టక్కిలో ఉన్న శ్రీ భీమలింగేశ్వర మోడరన్ రైస్ మిల్‌ను సందర్శించి రైతులకు ఇబ్బంది లేకుండా వారు తీసుకు వచ్చిన ధాన్యాన్ని తీసుకోవాలని, వారికి అవసర మయ్యే సంచులను ఆర్‌బికెల ద్వారా సరఫరా చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, వ్యవసాయ సిబ్బంది, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

వేటకు వెళ్లని మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

భోగాపురం: తుపాను కారణంగా వారం రోజులుగా వేటకు వెళ్లని మత్స్యకారులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని నెల్లిమర్ల నియోజకవర్గం ఇంచార్జ్ కర్రోతు బంగార్రాజు డిమాండ్ చేశారు. తీర ప్రాంతమైన ముక్కాం గ్రామంలో సోమవారం సాయంత్రం ఆయన పర్యటించారు. అక్కడ మత్స్యకారులతో తుపాను ప్రభావం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేటకు వెళ్ళని మత్స్యకారులను ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. రైతులు కూడా తుపాను తీవ్రతతో నష్టపోయారని వారిని కూడా ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. గతంలో చంద్రబాబు హయాంలో విపత్తులు వచ్చేటప్పుడు ముందస్తుగా హెచ్చరించి నష్టం తీవ్రతను తగ్గించే వారన్నారు. కానీ ఈ ప్రభుత్వంలో అలాంటి పరిస్థితి కనపడటం లేదన్నారు. ఒకవేళ ఎక్కడైనా తడిసిన ధాన్యం ఉంటే వాటిని తక్షణమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ పరిశీలనలో నాయకులు బడే నాయుడు, తెల్లపల్లి అప్పన్న, కారి అబ్బాయి, బడే సింహాచలం, వార్డు మెంబర్ బడే అప్పన్న తదితరులు పాల్గొన్నారు.


భోగాపురం: మత్స్యకారులతో మాట్లాడుతున్న కర్రోతు

చెరువు కాదు.. రహదారే..

వేపాడ : గత రెండు రోజులుగా తుపాను కారణంగా కురుస్తున్న వర్షాల వల్ల మరమ్మతులకు గురైన రహదారుల్లో ఏర్పడిన గోతుల్లో నీరు చేరి చెరువులను తలపిస్తు న్నాయి. ముఖ్యంగా వల్లం పూడి, వేపాడ గ్రామాల మధ్య రోడ్డు పూర్తిగా అధ్వాన్నంగా తయారై గోతులు ఏర్పడ్డాయి. ఇప్పుడు వర్షపు నీరు ఆ గోతుల్లో చేరడంతో ఆ రోడ్డు గుండా ద్విచక్ర వాహనాలు, ఆటోల్లో ప్రయాణించడానికి అవస్థలు పడుతున్నారు. మరమ్మతులకు గురైన రోడ్డును బాగుచేయాలని కోరుతున్నారు.


చెరువును తలపిస్తున్న వల్లంపూడి, వేపాడ మధ్య రోడ్డు


తహశీల్దార్‌కు వినతిపత్రాన్నిస్తున్న టిడిపి నాయకులు

పూర్తి స్థాయి ఓటర్ల జాబితా ఇవ్వాలి

ప్రజాశక్తి - నెల్లిమర్ల: పూర్తి స్థాయి ఓటర్ల జాబితా ఇవ్వాలని నియోజక వర్గం టిడిపి పోల్ మేనేజ్‌మెంట్ కో ఆర్డినేటర్ సువ్వాడ రవి శేఖర్ కోరారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆర్వో అధ్యక్షతన అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి తరపున ఇంతవరకు వరకు ఫారం-6, ఫారం-7 ఎన్ని తొలగించారు. ఎన్ని యాడ్ చేశారో పూర్తి స్థాయి జాబితా కావాలని కోరుతూ రవిశేఖర్ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ కార్యదర్శి లెంక అప్పలనాయుడు, నగర పంచాయతీ క్లస్టర్ ఇంచార్జ్ అట్టాడ శ్రీధర్ (బుజ్జి), మండల ప్రధాన కార్యదర్శి గురాన నర్సింగ్, వీరభద్రరావు, రెల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులతో నేల సారవంతం

ప్రజాశక్తి - నెల్లిమర్ల: సేంద్రియ ఎరువులు వినియోగించడం ద్వారా నేల సారవంతమవుతోందని భూసార పరీక్షా కేంద్రం సహాయ సంచాలకులు బి. భానులత చెప్పారు. మంగళవారం సీతారాముని పేటలో ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా భూసార పరీక్షా కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు రసాయనిక ఎరువులు అధికంగా వాడటం వల్ల నేల సారవంతం పోయి దిగుబడులు తగ్గి తెగుళ్లు వస్తున్నాయన్నారు. రసాయనిక ఎరువులతో పర్యావరణం కలుషితమై అతివృష్టి, అనావృష్టి సంభవించి విపత్తులు కలుగుతున్నాయని చెప్పారు. రైతులు రసాయన ఎరువులు వాడకం తగ్గించి సేంద్రీయ ఎరువుల వాడకం పెంచాలని కోరారు. దీనిలో భాగంగా సేంద్రీయ ఎరువులు పచ్చి రొట్ట, ప్రకృతి సిద్ధమైన ఎరువులను వినియోగించి నేల సారవంతమై దిగుబడులు పెరగడంతో తెగుళ్లు నివారణ జరిగి రైతులకు ఖర్చు కూడా తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భూసార పరీక్షా కేంద్రం ఎ.ఓ ఎ.సింహాచలం, ఎఇఒ బి. జగన్మోహనరావు, నెల్లిమర్ల ఎంఎఒ ఎం. నాగరాజు, మహేశ్వరరావు, వివిఎ కె. శ్యామ్‌కుమార్ యాదవ్, రైతులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎడిఎ భానులత

నగర పంచాయతీ సమస్యల పై దృష్టి

ప్రజాశక్తి - నెల్లిమర్ల: నగర పంచాయతీ సమస్యలపై దృష్టి సారించాలని కమిషనర్ పి. బాలాజీ ప్రసాద్ సూచించారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో వార్డు పరిపాలన కార్యదర్శులు, వార్డు ఎమినిటీస్ కార్యదర్శులు, వార్డు ఎడ్యుకేషన్ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రా సంబంధించి ప్రతి సచివాలయ పరిధిలోనూ 15 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల లోపు వయస్సు గల వారికి ఆటల్లో పాల్గొనడానికి, 8 సంవత్సరాలు పై బడిన వారిని ఆటలు వీక్షించడానికి రిజిస్ట్రేషన్లు చేయించాలన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్డులు సంబంధించి వార్డు వాలంటీర్ల ద్వారా ఈకెవైసి చేయించాలని, జగనన్న లే అవుట్లలో నిర్మిస్తున్న గృహాలు త్వరితగతిన పూర్తి చేసి నిర్మాణాలు పునాది దశలో ఉన్న లబ్ధిదారులకు అవగాహన కల్పించి త్వరితగతిన నిర్మాణాలను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి ఆదేశించారు. నగర పంచాయతీలో వివిధ గ్రాంటుల నుంచి చేపడుతున్న అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేసి ప్రస్తుతం 'మిచౌంగ్' తుపాను పట్ల అప్రమత్తమై తాగు నీరు సరఫరా ఎటువంటి అంతరాయం లేకుండా తగు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

వాలంటీర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

ప్రజాశక్తి - బొబ్బిలి: మున్సిపాలిటీలోని 16వ సచివాలయం పరిధిలో ఖాళీగా ఉన్న ఐదు వార్డు వాలంటీర్ పోస్టులు భర్తీకి జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ జారీ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 7 నుంచి 13 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చునని చెప్పారు. ఆసక్తి వున్నవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 14న మున్సిపల్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు.


పట్టాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

సంపూర్ణ హక్కులతో పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి - పూసపాటిరేగ: అసైన్డ్ భూములకు సంపూర్ణ భూహక్కు కల్పించిన ప్రభుత్వమేనని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జగనన్న సంపూర్ణ భూహక్కు పథకానికి సంబంధించి పట్టాలను పంపిణీ చేశారు. మండలంలోని 16 గ్రామాలకు చెందిన 363 మంది లబ్ధిదారులకు 198 ఎకరాలు భూ హక్కులు పంపిణీ చేశారు. ఇచ్చిన మాటకి కట్టుబడి ఉన్న ఏకైక ముఖ్యమంత్రి మన జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు పతివాడ అప్పలనాయుడు, జెసిఎస్ కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు, వైస్ ఎంపిపిలు అల్లాడ సత్యనారాయణమూర్తి, ఎన్ సత్యనారాయణరాజు, నాయకులు మహంతి జనార్ధనరావు, మత్స్యకార సంఘం నాయకులు బర్రి చిన్నప్పన్న, తహశీల్దార్ ఇమంది బాస్కరావు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ధాన్యం గింజనూ కొనుగోలు చేస్తాం

ప్రజాశక్తి- బొబ్బిలి: ప్రతి ధాన్యం గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తుపాను తీవ్రత అధికంగా ఉండడంతో అప్రమత్తంగా ఉండి నష్ట నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులకు సీఎం జగన్మోహన్ రెడ్డి అదేశించారన్నారు. తుపాను అనంతరం రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తామన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

ఆడుదాం ఆంధ్ర జయప్రదం చేయండి

క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర పోటీలను జయప్రదం చేయా లని ఎమ్మెల్యే శంబంగి కోరారు. క్రీడలను ప్రోత్సహిం చేందుకు ఆడుదాం-ఆంధ్ర ఆటల పోటీలు నిర్వహిస్తున్నా మని చెప్పారు. డిసెంబర్ 15 లోగా ఆటల పోటీలలో పాల్గొనే క్రీడాకారులు సచివాలయాల్లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. పోటీలకు రూ.12కోట్లు బహుమతులకు కేటాయించినట్లు చెప్పారు. ఆసక్తి కలిగిన యువతీ యువకులు ఆటల పోటీలలో పాల్గొనేందుకు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

టిడిపి,జనసేనలకు శృంగభంగం

తెలంగాణ ఎన్నికల్లో టిడిపి, జనసేనలకు శృంగభంగం కలిగిందని ఎమ్మెల్యే శంబంగి అన్నారు. హైదరాబాద్ సిటీలో కాంగ్రెసుకు ఓటు వేయాలని టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చినప్పటికీ బిఆర్ఎస్‌కు ప్రజలు ఓట్లు వేశారన్నారు. జనసేనకు డిపాజిట్ రాలేదన్నారు. ఆయనతో మున్సిపల్ ఛైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ, వైసిపి పట్టణ అధ్యక్షులు చోడిగంజి రమేష్ నాయుడు, పాల్గొన్నారు.

నూతన చట్టంతో తంటాలు

శృంగవరపుకోట : రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన నూతన భూహక్కు చట్టాన్ని (ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్టు-2022) తక్షణం ఉపసంహరించుకోవాలని ఎస్.కోట బార్ అసోసియేషన్ న్యాయవాదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న టైటిలింగ్ యాక్టును నిరసిస్తూ మంగళవారం కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు అల్లు సత్యాజీ, డబ్ల్యుఎన్.శర్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వల్ల ప్రజలకు ఎటువంటి ఉపయోగం ఉండదన్నారు. సామాన్యులకు అన్యాయం జరిగేందుకు ఆస్కారం ఉందన్నారు. సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా తీసుకొచ్చిన ఈ చట్టంలో స్థానిక సివిల్ కోర్టులకు విచారణ పరిధి (జ్యూరిడిక్షన్) లేకుండా చేశారన్నారు. కేవలం టైటిలింగ్ అధికారులకే అధికారం కట్టబెట్టారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో పనిచేసే ల్యాండ్ టైటిలింగ్ అధికారులపై రాజకీయ జోక్యం ఉండే అవకాశం ఉండవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం చెబుతున్నట్లు సులభంగా వేగంగా కేసులు పరిష్కారం చేయాలని భావిస్తే కోర్టులను పెంచి, సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. సివిల్ కోర్టులు చేయాల్సిన పనిని ల్యాండ్ టైటిలింగ్ అధికారులకు అప్పజెప్పడం ద్వారా పేదలకు మేలు కన్నా నష్టమే ఎక్కువ జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం కూడా కోర్టు విధులు బహిష్కరించి నిరసన తెలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు జి.సూరిదేముడు, గేదెల ప్రకాష్, బి.త్రిమూర్తులు, జి.చిట్టిబాబు, బి.సత్యనారాయణ, ఆర్.సత్యనారాయణ, బి.వెంకటరావు, బొబ్బిలి రామకృష్ణ, పిడిది రామకృష్ణ, బోని శివశేఖర్ బాబు పాల్గొన్నారు.

సమస్యలపై స్పందించండి

ప్రజాశక్తి- బొబ్బిలి: నియోజకవర్గంలో ఉన్న ప్రధాన సమస్యలపై ఎమ్మెల్యే స్పందించాలని లోక్ సత్తా జిల్లా అధ్యక్షులు ఆకుల దామోదర రావు కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పల నాయుడకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా దామోదరరావు మాట్లాడుతూ పారాది వంతెన బాగాలేని కారణంగా భారీ వాహనాలు దారి మళ్లించడం వల్ల వాహన దారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వంతెన దిగువున అనుసంధాన రహదారి తొందరగా ఏర్పాటు చేసి నూతన వంతెన పనులు ప్రారంబించాలన్నారు. భారీ వాహనాలు ప్రయాణం చెయ్యడం వల్ల గొల్లపల్లి నుండి కారాడ వెళ్లే రహదారి పూర్తిగా పాడయిపోయి వాహనాలు ఆ దారిలో కూరుకుపోతున్నాయన్నారు. బొబ్బిలి మునిసిపాలిటీ పరిధిలో తాగునీటి పైపులైన్లు ఎప్పటికప్పుడు, ఎక్కడికక్కడ లీకులై నీరు వృథా అవ్వడమే కాకుండా కొత్తగా వేసిన రహదారి పాడయిపోతుందన్నారు. సమస్యలు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

క్రీడా కిట్లు పంపిణీ

భోగాపురం: ఆడుదాం ఆంధ్ర క్రీడా కిట్లను కార్యదర్శులకు ఎంపిడిఒ అప్పలనాయుడు సోమవారం పంపిణీ చేశారు. వైసిపి మండల అధ్యక్షులు ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, తహశీల్దార్ బంగార్రాజు, ఎపిఒ ఆదిబాబు, ఎపిఎం రమణ, పాల్గొన్నారు.

మహారాజశ్రీ విజయనగరం 3వ అదనపు జూనియరు సివిల్ జడ్జి (ఎక్సైజ్) వారి కోర్టులో
IA 202/2020 OS 258/2020

Between:
కర్రోతు అన్నపూర్ణ వగైరాలు ....వాదులు
And :
విశ్వనాధు శ్రీనివాసరావు వగైరాలు ...ప్రతివాదులు

NOTICE

D1. విశ్వనాధు శ్రీనివాసరావు S/o లేటు సంజీవరావు, ప్లాటు నెం.56A, కరకవలస రోడ్డు, అయ్యన్నపేట, విజయనగరం.
D2. విశ్వనాధు కుమారి W/o శ్రీనివాసరావు, ప్లాటు నెం.56A, కరకవలస రోడ్డు, అయ్యన్నపేట, విజయనగరం.
D3. విశ్వనాధు జేసురావు S/o శ్రీనివాసరావు, ప్లాటు నెం.56A, కరకవలస రోడ్డు, అయ్యన్నపేట, విజయనగరం.
D4. విశ్వనాధు కరుణతల్లి D/o శ్రీనివాసరావు, C/o పోతల గణేష్ బ్రహ్మం గారి వీధి, D.No. 3-122, పోరంకి, విజయవాడ, కృష్ణా జిల్లా.
D5. విశ్వనాధు వరలక్ష్మి W/o లేటు సంజీవరావు, D/o శ్రీనివాసరావు, సెక్షన్IV, సెక్షన్ 29 Q.0811P, భిలాయ్‌నగర్, దుర్గ జిల్లా, ఛత్తీస్‌ఘర్ రాష్ట్రం.

పై నెంబరు కేసులో మీకు అనేకసార్లు పై కోర్టువారి నుండి నోటీసులు పంపినా మీరు తీసుకోనందున మీకు నోటీసు నిమిత్తం సదరు కేసు 29-12-2023 తేదికి వాయిదా వేసిరి. సదరు కేసులో మీకు ఆక్షేపణలున్న యెడల **తేదీ 29-12-2023దీన ఉదయం 10-30 గంటల**కు పై కోర్టులో హాజరై మనవి చేసుకోవలెను. లేనిచో సదరు కేసు మీ పరోక్షమందు తీర్మానించబడును.

J.Bheemasena Rao,
Advocate for Paintiff,
Vizianagaram,
Cell:9441053628

మహారాజశ్రీ విజయనగరం 3వ అదనపు జూనియరు సివిల్ జడ్జి (ఎక్సైజ్) వారి కోర్టులో
OS 258/2020

Between:
కర్రోతు అన్నపూర్ణ వగైరాలు ....వాదులు
And :
విశ్వనాధు శ్రీనివాసరావు వగైరాలు ...ప్రతివాదులు

NOTICE

D1. విశ్వనాధు శ్రీనివాసరావు S/o లేటు సంజీవరావు, ప్లాటు నెం.56A, కరకవలస రోడ్డు, అయ్యన్నపేట, విజయనగరం.
D2. విశ్వనాధు కుమారి W/o శ్రీనివాసరావు, ప్లాటు నెం.56A, కరకవలస రోడ్డు, అయ్యన్నపేట, విజయనగరం.
D3. విశ్వనాధు జేసురావు S/o శ్రీనివాసరావు, ప్లాటు నెం.56A, కరకవలస రోడ్డు, అయ్యన్నపేట, విజయనగరం.
D4. విశ్వనాధు కరుణతల్లి D/o శ్రీనివాసరావు, C/o పోతల గణేష్ బ్రహ్మం గారి వీధి, D.No. 3-122, పోరంకి, విజయవాడ, కృష్ణా జిల్లా.
D5. విశ్వనాధు వరలక్ష్మి W/o లేటు సంజీవరావు, D/o శ్రీనివాసరావు, సెక్షన్IV, సెక్షన్ 29 Q.0811P, భిలాయ్‌నగర్, దుర్గ జిల్లా, ఛత్తీస్‌ఘర్ రాష్ట్రం,

పై నెంబరు కేసులో మీకు అనేకసార్లు పై కోర్టువారి నుండి నోటీసులు పంపినా మీరు తీసుకోనందున మీకు నోటీసు నిమిత్తం సదరు కేసు 29-12-2023 తేదికి వాయిదా వేసిరి. సదరు కేసులో మీకు ఆక్షేపణలున్న యెడల **తేదీ 29-12-2023దీన ఉదయం 10-30 గంటల**కు పై కోర్టులో హాజరై మనవి చేసుకోవలెను. లేనిచో సదరు కేసు మీ పరోక్షమందు తీర్మానించబడును.

J.Bheemasena Rao,
Advocate for Paintiff,
Vizianagaram,
Cell:9441053628

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన రెప్కో హోమ్‌ఫైనాన్స్ లిమిటెడ్ (Repco Home Finance Ltd) ఇచ్చిన బోగట్టు మేరకు ఇచ్చిన బహిరంగ ప్రకటన. నా క్లయింటు వ్యాపార లావాదేవీలలో భీశెట్టి దుర్గ W/o భీశెట్టి వెంకటేశ్వరరావు, 22-2-58/2, 5th Ward బూడివీధి ఎదురు డాక్యుమెంట్ విజయనగరం (జిల్లా) నివాసి లోను కోసం వారి యొక్క ఇంటి డాక్యుమెంట్ (5896/2011) సదరు ఆస్థిపైన ఇతరులు ఏవరికైనా అభ్యంతరము ఉన్న యెడల ఈ దినం నుండి ఒక వారం దినములోగా ఈ దిగువ న్యాయవాదికి వ్రాత పూర్వకంగా తెలియపర్చవలెను. తదుపరి అభ్యంతరములు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:

All that part and parcel of the Land measuring an Extent OF 61.33 Sq Yds. together with 552 Sft RCC slabbed House Door No. 21-4-62. Assessment No. 1093022019, Construcked In T.S. No.196. in the Lane of Door. No. 21-4-62, west side to Golla Veedhi to Budi Veedhi Road, Maharajpeta, north ward MC ward no 21. Vizianagaram. Town & Municipality. Vizianagaram Sub-Rege office. Vizianagaram Dist.
SITE Boundaries :-
East :- Road, **South :-** Jain Rastha, **West :-** House of Lod agale Sanyaji Rao
North :- Property of Sanyali Rao.

C.S. BHAGAVAN
ADVOCATE & NOTARY
G 3, Gayatri Residency
5 15 14, Kothagraharam
VIZIANAGARAM 535001
Cell: 9441910030

IN THE HONOURABLE COURT OF THE SENIOUR CIVIL JUDGE AT VIZIANAGARAM.
O.S. No.320/2015.

Between:-
Sri Lenka Hari Krishna ...Plaintiff.
And:
Sri Lenka Appala Naidu etc., ... Defendants.
To:
7th and 8th DEFENDANTS:-
1. Sri Lenka Chandri Naidu, S/o late Rambabu, Agriculturist, Penasam Village Gantyada Mandal, Vizianagaram District. (7th Defendant)
2. Sri Lenka Madhusudhana Rao, S/o late Rambabu, Agriculturist, Rest-ditto-. (8th Defendant)

Take notice that the above suit filed by the plaintiff for partition of the plaint schedule mentioned properties is posted to **12.12.2023 at 10:30 a.m.** before the above Honourable Court for your appearance, failing which the matter will be decided in your absence.

N.RAMESH KUMAR
ADVOCATE FOR THE PLAINTIFF.
Behind Revenue Home
Opp. R.T.C. Complex
VIZIANAGARAM

మహారాజశ్రీ విజయనగరం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
IA 654/2023, IA 655/2023, IA 656/2023 in OS 345/2017

Between:
శ్రీ ఇర్రంకి నరశింహమూర్తి .....వాది/పిటిషనరు
యెదిరి
శ్రీమతి వొబ్బిలిశెట్టి మాణిక్యాంబ (Died) వగైరాలు ......ప్రతివాద్యు/రెస్పాండెంట్లు

To
R3. శ్రీ వొబ్బిలిశెట్టి సత్యనారాయణ, Fathers Name not Known, రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి, ప్లాట్ నెం. 13, శ్రీ నిలయం, ముత్యాలమ్మ కోవెల ఎదుట రోడ్, తోటపాలెం, విజయనగరం.
R4. శ్రీ వొబ్బిలిశెట్టి తేజ S/o సత్యనారాయణ, ఉద్యోగి Rest. ditto
R5. శ్రీ వొబ్బిలిశెట్టి సుధీర్ S/o సత్యనారాయణ, సాఫ్ట్‌వేర్ ఇంజినీరు, Rest. ditto

పై నెంబరు గల దావాలో 1వ ప్రతివాది అయిన శ్రీమతి వొబ్బిలిశెట్టి మాణిక్యాంబగారి మరణానంతరమందు సదరు దావాలో వారసులుగా మిమ్ములను ప్రతివాదులుగా చేర్చవలసినదిగా IA 654/2023 నెంబరుగల పిటిషను 1089 రోజులు ఆలస్యమును నివృత్తి చేయగలందులకు, IA 655/2023 కాలదోషమును నివృత్తి చేయగలందులకు (To Setside abatment) మరియు IA 650/2023 నెంబరుగల పిటిషనరు వారసులుగా చేర్చుటకున్ను, యిందలి వాది/పిటిషనరు గారు దాఖలు చేసియున్నారు. కావున పై నెంబరు పిటిషనులలో మీకు ఏవిధమైన వాదనలు వున్నయెడల మీరు స్వయముగా గాని, వకీలు ద్వారా గాని **తే 18-12-2023దిన పగలు గం|| 10-30ని||**లకు హాజరయ్యి, మీ ఆక్షేపణలు, అందుకు సంబంధించిన దస్తావేజులతో దాఖలు చేసుకొని వాదించుకోవలెను. లేని యెడల సదరు వాజ్యం మీ పరోక్షమందు విచారించి తీర్మానించెదరని యిందుమూలముగా మీకు తెలియజేయడమయినది. కాగా యిది, పై కోర్టువారి ఉత్తర్వులపైని ప్రకటించడమయినది.

శ్రీ పోతుల రాంబాబు
పిటిషనరు/వాది త|| న్యాయవాది,
విజయనగరం, సెల్: 9996458999

FACOR ALLOYS LIMITED
CIN L27101AP2004PLC043252
Regd. Office : Shreeramnagar-535101, Garividi, Dist. Vizianagaram (A.P.)
PHONE : +91 8952 282029 FAX : +91 8952 282188; Email: facoralloys@falgroup.in
Corp. Office: 160 B, Western Avenue, Sainik Farms, New Delhi – 110062, India
Phone: +91-11-4107 2935 ; Email: corpoffice@falgroup.in; Website: www.facoralloys.in

NOTICE OF 20TH ANNUAL GENERAL MEETING, REMOTE E-VOTING & BOOK CLOSURE INFORMATION

NOTICE is hereby given that the 20th Annual General Meeting ('AGM') of the Members of Facor Alloys Limited (the 'Company') will be held on Thursday, the 28th day of December, 2023 at 12:00 p.m. (IST) through Video Conferencing ('VC') / Other Audio-Visual Means ('OAVM') to transact the businesses as set out in the Notice of AGM. In accordance with the General Circulars issued by the Ministry of Corporate Affairs dated April 8, 2020, April 13, 2020, May 5, 2020, January 13, 2021, December 14, 2021, May 05, 2022 & September 25, 2023 (collectively called 'MCA Circulars'), the Company has completed the dispatch of Notice for the 20th AGM along with a link therein to download the Annual Report for Financial Year 2022-23, on 5th December, 2023 through only email/ electronically to those Members whose e-mail addresses are registered with the Company/Registrars and Transfer Agent ('RTA')/Depositories. The physical copies of the Annual Report has not been dispatched in compliance with the aforesaid MCA Circulars read with SEBI Circular dated May 13, 2022. The copy of the Notice of AGM being the part of the Annual Report, is available on the website of the Company www.facoralloys.in as well as of the BSE Limited ('BSE') at www.bseindia.com for download. The detailed instructions for attending the ensuing AGM through 'VC/OAVM', are given in the Notice of AGM.

Further, the full Annual Report for the Financial Year 2022-23 which itself containing the Notice of 20th AGM, can be downloaded from the following link:

https://www.facoralloys.in/assets/pdf/annual_report/Annual%20Report%20FAL%202022-2023.pdf

Information regarding Remote E-Voting:

In compliance with Section 108 of the Companies Act, 2013 ('Act') read with Rule 20 of the Companies (Management and Administration) Rules, 2014, Regulation 44 of the SEBI (LODR) Regulations, 2015 and the Secretarial Standard on General Meetings ('SS-2') issued by the Institute of Company Secretaries of India, as amended upto date, the Company is providing to its Members, the facility of "remote e-voting" before the AGM as well as "e-voting during the AGM", in respect of the businesses to be transacted at the ensuing AGM. For the purpose, the Company is availing the services of National Securities Depositories Limited (NSDL) to conduct the voting process in a fair and transparent manner. The detailed instructions for remote e-voting are given in the Notice of AGM. Members are requested to note the following:

The remote e-voting facility would be available during the following period:

Commencement of remote e-voting	From 10:00 a.m. (IST) on Monday, December 25, 2023
End of remote e-voting	At 5:00 p.m. (IST) on Wednesday, December 27, 2023

The remote e-voting module will be disabled by NSDL thereafter and Members will not be allowed to vote electronically beyond the said date and time.

The voting rights of the Members shall be in proportion to their share of the paid-up equity share capital of the Company as on Thursday, December 21, 2023 ('Cut-Off Date').

Any person who acquires shares and becomes a Member of the Company after the electronically dispatch of the Notice of AGM and holds shares as of the cut-off date i.e. Thursday, December 21, 2023, may obtain the login ID and password for remote e-voting by sending a request to NSDL at evoting@nsdl.co.in or can use their existing credentials if already registered with NSDL.

Mr. Tumul Maheshwari, a Practicing Company Secretary has been appointed as the Scrutinizer to scrutinize the process of "remote e-voting" as well as "e-voting during the AGM" in a fair and transparent manner.

The voting results shall be declared within the stipulated time period as specified by law. The results declared along with Scrutinizer's Report will be placed on the Company's website www.facoralloys.in as well as will also be informed and available on the website of BSE at www.bseindia.com.

Book Closure Information:

Members are requested to note that the Register of Members and the Share Transfer Books of the Company will remain closed from Friday, December 22, 2023 to Thursday, December 28, 2023 (both days inclusive) for the purpose of convening of ensuing AGM of the Company.

Date : 5th Dec., 2023
Place : Delhi
AAA

By Order of the Board,
for Facor Alloys Ltd.
Piyush Agarwal
Company Secretary